## వివరాలు నమోదు చేయించుకున్న సీఎం రేవంత్ రెడ్డి




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 335 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శుక్రవారం 29 నవంబర్ 2024

# ప్రియాంక గాంధీ ఎంపీగా ప్రమాణ స్వీకారం...



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ఎంపీగా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. తల్లి సోనియా గాంధీ,సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి ఆమె పార్లమెంట్‌కు హాజర య్యారు. శీతాకాల సమావేశాల్లో భాగంగా లోక్ సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. తన చేతిలో ఉన్న రాజ్యాంగ పుస్తకం చూపిస్తూ ప్రియాంక ప్రమాణ స్వీకారం చేశారు. ప్రియాంక కు పలువురు అభినందన లు తెలిపారు. కేరళ సాంప్ర దాయాన్ని ప్రతిబింబించేలా ఆమె సభకు హాజరయ్యా రు. ఎంపీ హోదాలో ప్రియాంక గాంధీ తొలిసారి లోక్ సభలోకి ప్రవేశించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో అరంగేట్రం చేసిన ఆమె మొదటి సారే భారీ విజయాన్ని అందుకున్నారు. ఇటీవల కేరళలోని వయ నాడ్ లోక్ సభ స్థానానికి ఉప ఎన్నిక జరగగా 4 లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో ఆమె భారీ విజయం సాధించారు. ప్రియాంక ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆమె పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా హాజరై తల్లికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

● తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి ● పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు

వివరాలు 2లో

# రైతు భరోసాకు ఎగనామం

- రుణమాఫీ పేరుతో పంగనామాలు
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించిన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబో మంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా

వివరాలు 2లో

# జార్ఖండ్ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

## 14వ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరేన్ ప్రమాణ స్వీకారం



**రాంచి,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జార్ఖండ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా జేఎంఎం చీఫ్ హేమంత్ సోరేన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా హేమంత్ ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. రాంచీ లో జరిగిన ఈ కార్యక్రమానికి హేమంత్ సోరెన్ భార్య, పిల్లలు, తల్లిదండ్రులు షిబు సోరెన్, రూపి సోరెన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,

వివరాలు 2లో

# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

## - బయటకు పరుగులు తీసిన కార్మికులు






# భారీ విస్తరణపై 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల వ్యయం: ఐటీ మంత్రి

**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):**ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమతో సర్క్యులర్ ఎకానమీ (వృత్తాకార ఆర్థిక వ్యవస్థ)కి తోడ్పడుతున్న అంకుర సంస్థ 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల పెట్టుబడితో భారీ విస్తరణ చేపట్టేందుకు ముందుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు సంస్థ ప్రతినిధులు సచివాలయంలో తనను కలిసిన అనంతరం ఆయన వివరాలు తెలిపారు. ప్రస్తుతం పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో 15 వేల

వివరాలు 2లో

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

● రాష్ట్రంలో 3 రోజులు భారీ వర్షాలు..! ● పలు జిల్లాలకు ఐఎండీ ఎల్లో హెచ్చరికలు



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** లంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. నేటినుంచి పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

వివరాలు 2లో

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

- దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం
- మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి సీతక్క




# నేడు దీక్షా దివస్..

- తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు




# మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ



## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రైతు భరోసాకు ఎగనామం

(మొదటి పేజీ తరువాయి)

నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్ళలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ? పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.

## వివరాలు నమోదు చేయించుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన కుటుంబ వివరాలను కుల సర్వేలో నమోదు చేయించుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు.హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఇలంబర్తి , ఇతర అధికారులు, ఎన్యుమరేటర్లు, సిబ్బందితో కూడిన సర్వే బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.సర్వే పురోగతి వివరాలను, సర్వేలో పాల్గొన్న ప్రజల స్పందన గురించి అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా సర్వేలో వివరాలు నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు.

## జార్ఖండ్ రాష్ట్రంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆర్జేడీ నేత తేజశ్వి యాదవ్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, ఆయన భార్య సునీతా కేజ్రీవాల్, ఎంపీ రాఘవ్ చద్దా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇటీవలే జరిగిన ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 81 నియోజకవర్గాలకు గానూ జేఎంఎం కూటమికి 56 స్థానాలు, ఎన్డీయే కూటమికి 24 స్థానాలు లభించిన సంగతి తెలిసిందే.



# సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

- బయటకు పరుగులు తీసిన కార్మికులు

**సంగారెడ్డి,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జిల్లాలోని జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలోని అరోరా లైఫ్‌సైన్స్ పరిశ్రమలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. ఎంబీ-2 బ్లాక్‌లోని రియాక్టర్లలో సాల్వెంట్ మిక్సింగ్ జరుగుతుండగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అందుపులోకి తీసుకొచ్చారు. రియాక్టర్ పేలుడుతో ఇండస్ట్రియల్ పార్కు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. హైదరాబాద్ జీడిమెట్ల ఎస్ఎస్‌వీ ఫ్యాబ్ ఇండస్ట్రీస్ పాలిథిన్ సంచుల తయారీ కంపెనీలో మంగళవారం భారీ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పరిశ్రమలో చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి అర్ధరాత్రి వరకు అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మంటలు చెలరేగాయి. భవనంలోని మూడో అంతస్తులో మంటలు చేరగా.. క్రమంగా ఒకటో అంతస్తు వరకు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత భవనం మొత్తం మంటలు చెలరేగాయి. మంటల సమయంలో ఫ్యాక్టరీలోని కెమికల్ డ్రమ్ములు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నట్లు సమాచారం. ఈ సమయంలో ఆ డమ్ములన్నీ పేలడంతో మంటలు మరింత చెలరేగాయి. ఫలితంగా మంటలను ఆర్పివేయడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. భారీగా చెలరేగిన మంటలతో ఆ ప్రాంతమంతా భారీగా పొగ కమ్మేసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి నగరంలోని పలుచోట్ల నుంచి ఏడు ఫైరింజన్లను తరలించారు. అలాగే, వాటర్ బోర్డుతో పాటు ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తరలించారు. ఒక దశలో మంటలు వంద మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. దాంతో పాటు 200 మీటర్ల వరకు వేడిసెగలు వచ్చాయి. రసాయన డ్రమ్ముల పేలుడుతో మంటలు భారీగా ఎగిసిపడగా.. మంటలను అదుపులోకి తేవడం అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందికరంగా



మారింది. మంటల ధాటికి భవనం గోడలు బీటలు వారి కూలిపోయింది. ప్రమాదంలో దాదాపు రూ.100కోట్లకుపైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రమాదం జరిగిన సమయంలో కంపెనీలు వంద మందికిపైగా కార్మికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నేపథ్యంలో కార్మికులంతా బయటకు వెళ్లిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# నేడు దీక్షా దివస్..

- తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు
- అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు

**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ గొప్ప నాయకుడు కేసీఆర్ అని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించే కార్యక్రమం ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, దీక్ష దివస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి ఇంచార్జి పొన్నాల లక్ష్మయ్య, సికింద్రాబాద్, అంబర్ పేట, ముషీరాబాద్ ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, కాలేరు వెంకటేష్,



ముఠా గోపాల్, మాజీమంత్రులు శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, నాంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాల ఇంచార్జిలు ఆనంద్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతకుముందు మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణా ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పిందని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలోని అన్ని పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రం రావాలి.. తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించడం జరిగిందని గుర్తు చేశారు. అటువంటి దీక్షా దివస్‌ను అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని అన్ని నియోజకవర్గాల నుండి బైక్‌లపై ర్యాలీగా బసవ తారకం హాస్పిటల్ సర్కిల్ వరకు చేరుకుంటారని, అక్కడి నుండి పాదయాత్రగా తెలంగాణ భవన్‌కు చేరుకోనున్నట్లు చెప్పారు. తెలంగాణ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, కేసీఆర్ ఉద్యమ నేపథ్యాన్ని వివరించేలా ప్రత్యేకంగా రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం సభ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణపై తుపాన్ ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయుగుండం నెమ్మదిగా కదులుతుంది. గడిచిన 6 గంటల్లో గంటకు 2 కిమీ వేగంతో కదులుతుందని ఐఎండీ తెలిపింది. చెన్నైకి 480 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది.రాగల 12 గంటల్లో శ్రీలంక తీరాన్ని దాటి ఉత్తర-వాయువ్య దిశగా పయనమవుతుందని అంచనా వేసింది.ఉదయంలోపు తుపానుగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. శనివారం (నవంబర్ 30వ తేదీ) ఉదయం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల సమీపంలో కారైకాల్ మరియు మహాబలిపురం మధ్య తీవ్ర వాయుగుండంగా తీరం దాటే అవకాశం ఉందని తాజా బులెటిన్ లో పేర్కొంది. ఈ ప్రభావంతో 3 రోజులు ఏపీలోని దక్షిణకోస్తాలో అక్కడక్కడ భారీ వర్షాలు,రాయలసీమలో శుక్ర,శనివారాల్లోఅక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి-మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.శనివారం దక్షిణకోస్తా,రాయలసీమలో కొన్నిచోట్ల భారీ-అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.మరోవైపు తెలంగాణకు ఐఎండీ కీలక అలర్ట్ ఇచ్చింది. తుఫాన్ ప్రభావంతో రేపట్నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక నవంబర్ 30వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. డిసెంబర్ 1న తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.డిసెంబర్ 2వ తేదీన తెలంగాణలోని భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జగనాం, సిద్ధిపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి. మళ్లీ డిసెంబర్ 3,4 తేదీల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని ఐఎండీ వివరించింది.

# మరో 3 లక్షల మందికి త్వరలో రుణమాఫీ

- ఈనెల 30న ఖాతాల్లోకి డబ్బులు
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రుణమాఫీ కాని వారిని డబ్బులు జమ చేయటంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. బుధవారం షాద్ నగర్ లో మాట్లాడిన ఆయన పలు కారణాలతో రుణమాఫీ జరగని 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని పేర్కొన్నారు. నవంబర్ 30వ తేదీన మహబూబ్ నగర్ లో జరగనున్న రైతుపండగ సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటన చేశారు.రుణమాఫీకి రూ.18 వేల కోట్లు ఖర్చు చేశామని.. మిగతా రైతులకు కూడా అందజేస్తామని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ప్రక్రియకు సమయం తీసుకోవటంతో పలువురు రైతులకు మాఫీ కాలేదని చెప్పారు. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని... తప్పులను సరిచేశారని వివరించారు. వీరందరికీ ఈనెల 30వ తేదీన డబ్బులు చేస్తామని స్పష్టం చేశారు. కాగా తెలంగాణలోని కాంగ్రెస్ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ స్కీమ్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో అధిక సంఖ్యలో రైతులకు రుణమాఫీ కాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం.. వారి వివరాలను సేకరించింది. కుటుంబ నిర్ధారణ చేసేందుకు మూడు నెలలపాటు సమయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి కావటంతో రుణమాఫీ కాని వారికి స్కీమ్ ను వర్తింపజేయనుంది.

## భారీ విస్తరణపై 'బన్యన్ నేషన్' రూ.200 కోట్ల వ్యయం: ఐటీ మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

టన్నుల వార్షిక సామర్థ్యంతో 'బన్యన్ నేషన్' రీ సైక్లింగ్ పరిశ్రమను నిర్వహిస్తోంది. దీనిని 45 వేల టన్నులకు విస్తరించడానికి ఏర్పాట్లు చేసుకుంటోందని ఆయన చెప్పారు. విస్తరణ పూర్తయితే మరో 500 మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని ఆయన వెల్లడించారు. రీసైకిల్ చేసిన ప్లాస్టిక్ ను ఈ సంస్థ యూనిలివర్, టాటా మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలకు విక్రయిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న 'బన్యన్ నేషన్' లాభాల్లో నడుస్తోందని చెప్పారు. కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం వారు మరికొంత భూమిని అడుగుతున్నారని, దీనిపై టీజీఐఐసీ నిర్ణయం తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఐటీ సలహాదారు సాయికృష్ణ, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్, బన్యన్ నేషన్ సిఇఓ మణి వాజిపేయ్, సిఓఓ రాజ్ కిరణ్ మదనగోపాల్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్

- దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం
- మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క



**హైదరాబాద్,నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

# ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



**పరకాల, నవంబర్28 (పిసిడబ్ల్యూ న్యూస్):**సామాజిక సేవకులు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే వర్ధంతినీ పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలువేరు సురేందర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పూలే దంపతులు అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం ఎంతగానో కృషి చేశారు అన్నారు. నిరుపేద నిస్సహాయ రోగులకు ఎనలేని సేవలు చేశారని అన్నారు. తర్వాత పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు సుచరిత అరుణ బాగ్యమ్మ కవిత లు మాట్లాడుతూ జ్యోతీ రావ్ పూలే సావిత్రీ బాయి పూలే దంపతులు ముఖ్యంగా నాటి అనాగరిక కాలం లో స్త్రీల కు మొట్టమొదట పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీ యొక్క విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తలు పూలే దంపతులు అన్నారు. సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి అన్నీ వర్గాల అభివృద్ధి కి నాడు వారు కృషి చేయడం మూలంగానే నేడూ అన్నీ వర్గాల ప్రజలు అన్నీ రంగాల్లో ముందుకు పోతున్నారని టీచర్లు అన్నారు. పూలే దంపతుల స్పూర్తి తో ప్రజా సంక్షేమ వేదిక ఆద్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజా సంక్షేమ వేదిక నాయకులు శనిగరపు శ్రీనివాస్ అన్నారు.పూలే దంపతులు ను ఆదర్శంగా తీసుకోవాలి అని విద్యార్థి దశ నుండే సామాజిక సేవా అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులకు ప్రజా సంక్షేమ వేదిక ఆద్వర్యంలో లో ఉచితంగా పెన్నులు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమ వేదిక నాయకులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని జ్యోతి రావ్ పూలే చిత్ర పాఠానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# బడుగు బలహీన వర్గాలకు స్ఫూర్తిదాత జ్యోతిరావు పూలే

- దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు పూలే
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు హన్మకొండ ఎస్డిఎల్సి సెంటర్ లోని సావిత్రి బాయి - జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ హాజరై జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, స్త్రీలకు చదువు ఎంతో అవసరమని వారికి పాఠశాలలు రూపొందించి, వారికి ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికార కల్పన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని, దేశంలో కులవిక్షకు వ్యతిరేకంగా పోరాడుతు, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాని గొప్పవ్యక్తి జ్యోతిరావు పూలే గారు అని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారం వచ్చే విదంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, కాకతీయ యూనివర్సిటీ ఈసీ నెంబర్ డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇన్చార్జ్ ఆరగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి పెరుమండ్ల అనిల్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో నూతన మండలంగా మల్లంపల్లి...

- గత నోటిఫికేషన్‌లో సమస్యలున్నప్పటికీ ప్రత్యేక చొరవ చూపిన మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు
- మల్లంపల్లి మండల సాధన జేపీసీ అధ్యక్షుడు గోల్కొండ రాజు




**ములుగు ప్రతినిధి, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా లో మరో నూతన మండలం గా మల్లంపల్లి నీ ప్రకటించి జి ఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వనికి, ఇచ్చిన మాట కోసం ఎంతో గాను కృషిచేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారికి మంత్రి సీతక్క గారికి మల్లంపల్లి మండల సాధన జేఏసీ మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోల్కొండ రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక ఉద్యమాల అనంతరం ఇచ్చిన ప్రైమరీ గెజిట్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి సమస్యలన్నిటిని పరిష్కరించి పూర్తిస్థాయిలో మల్లంపల్లి మండల గెజిట్ ను విడుదల చేసినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.




# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కుడా చైర్మన్



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ అజీజ్ ఖాన్ రెండవ సారి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యే లు, ఇతర ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర గ్రంధాలయం సంస్థ చైర్మన్ శ్రీ రియాజ్ తదితరులు శు భాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. తొలుత జిల్లా కేంద్ర గ్రంధాలయంలో సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళీలు అర్పించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రపంచంలో మేదో శక్తిని పెంపొందించాలంటే, మేధావులను తయారు చేయాలన్న గ్రంధాలయలు వారధిగా ఉంటాయన్నారు. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ కాలంలో గ్రంధాలయాలకు ఆదరణ కరువైందన్నారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన అజిజ్ ఖాన్ గ్రంధాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలముగా సముచిత స్థానం కల్పించే బాధ్యత తనది అని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.గతంలో తాను చైర్మన్ ఉన్నప్పుడు గ్రంధాలయాల్లో ఇంటర్నెట్ (వైఫై ) సేవలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే డాటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్





**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదులో భాగంగా ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేసిన అన్ని వివరాలను సమగ్రంగా ఉన్నాయా లేదా అని సరిచూసుకున్న తర్వాతనే ఫైనల్ సబ్మిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్న విట్స్ కళాశాలలో సర్వే వివరాల నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ల సహకారంతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను నమోదు చేస్తుండగా వాటి వివరాలను అధికారులను, ఎన్యుమరేటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సూపర్వైజర్లు ప్రతిరోజు ఆయా మండలాలకు సంబంధించిన సర్వే పత్రాలను డేటా ఎంట్రీ సెంటర్ కు తీసుకువచ్చి నమోదు చేసిన అనంతరం తిరిగి ఆయా మండలాలకు చెందిన మండల పరిషత్ కార్యాలయాల్లో పకడ్బందీగా భద్రపరచాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా పరకాల మున్సిపాలిటీకి సంబంధించి సర్వే వివరాలను పరకాల పట్టణంలో నమోదు చేస్తున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, ఫణి చంద్ర, ఎంపీవోలు, ఎంపీఎస్వోలు, ఎన్యుమరైటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న మహిళ కుటుంబానికి మేమున్నాం

- మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తాం
- సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి



**బయ్యారం,నవంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని స్థానిక గంగ బజారులోని నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ చేతిలో చిల్లి గవ్వ లేకుండా బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బయ్యారం సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి రమ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని డాక్టర్లు సూంచిచడంతో బుధవారం ఖమ్మం ఆసుపత్రి నుండి మెరుగైన వైద్య సేవల కోసం నిమ్స్ కు తరలించినట్లు తెలిపారు.ఈ విషయంపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు తెలియ చేయడంతో నిమ్స్ లోని వైద్యులతో మాట్లాడి ఆరోగ్య శ్రీ స్కీమ్ లో మెరుగైన చికిత్స అందించేందుకు సియం ద్వారా లెటర్ ఇప్పించినట్లు తెలిపారు. సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆదేశాలతో ఆనారోగ్యంతో బాధ పడుతున్న మహిళ ను మండల కో-ఆప్షన్ సభ్యులు బాబా ఆసుపత్రిలో పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని మహిళ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించినట్లు తెలిపారు.

# హలో మాల చలో పేరేడ్ గ్రౌండ్ గోడ పోస్టర్ విడుదల

**ముఖ్య అతిథిలు గొల్లపల్లి నాగరాజు, మధుసూదన్**




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 28,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుషాయిగూడ ఆర్ టి సి బస్ డిపో వద్ద ఆర్ టి సి మాల ఉద్యోగులు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్,, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి హలో మాల చలో పెరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రంగారెడ్డి ,మేడ్చల్ మల్కాజ్గిరి,గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కమిటీ వైస్ చైర్మన్లు గొల్లపల్లి నాగరాజు, బీరకాయల మధుసూదన్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కుషాయిగూడ బస్ డిపో మాల కార్మిక సోదర సోదరీమణులు ఆర్ ఉదయ్, కుమార్, యాకుబ్ రాజ్ ,సిహెచ్ యాదగిరి, ఆట పండరి ,నాగారం శ్రీనివాస్, గౌడ రవి కిరణ్, భాస్కర్ స్వరూప పాల్గొగోని విజయ వంతం చేశారు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పంచాయతీ రాజ్ ఏఈ గురువారం ఏసీబీకి చిక్కారు. వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న కార్తీక్ రూ. 5వేల లంచము తీసుకుంటూ పట్టుబడ్డాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సతీష్ కాంట్రాక్టు బిల్లుల కోసం గత కొంత కాలంగా ఏఈ కార్తీక్ చుట్టు తిరుగుతున్నాడు. సకాలంలో బిల్లులు క్లియరెన్స్ చేయకుండా ఏఈ కార్తీక్ తిప్పుకుంటూ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన సదరు మాజీ సర్పంచ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా జడ్పీ కార్యాలయానికి సమీపంలోని హనుమకొండ హరిత హొటల్ లో ఏఈ కార్తీక్ డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. జెడ్పీ కార్యాలయంలోనూ ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు.

# సోలార్ ప్రాజెక్టులపై పార్లమెంటులో వివరాలు కోరిన వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులపై వరంగల్ ఎం పీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంటులో ప్రశ్నోత్త రాల సమయంలో కేంద్రాన్ని సమాచారం కోరారు. గురువారం ప్రశ్నోత్తరాల సమయం లో డాక్టర్ కావ్య వేసిన లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర మంత్రి శ్రీపాద్ యశో నాయక్ సమాధాన మిచ్చారు. రాష్ట్రంలో 266 సోలార్ పవర్ ప్లాంట్లు మంజూరు కాగా.., అందులో అక్టోబర్ మాసాంతానికి 263 ఉత్పత్తి చేస్తు న్నాయని, అలాగే రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు కూడా ఉత్పత్తి చేస్తున్నాయని మంత్రి అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్లు 4292 .29 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నాయని,విండ్ ప్రాజెక్ట్ ల ద్వారా128.1 మెగా వాట్ల విద్యుదుత్పత్తి జరుగుతున్నదని మంత్రి డాక్టర్ కావ్యకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

## 10 తులాల బంగారం, ఫోను అందజేసిన ఎస్సై నరేందర్ రెడ్డి



**గంగాధర నవంబర్ 28(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీన పర్వీన్ ,వయసు: 30 సంవత్సరాలు అనే మహిళ తన తల్లితో కలిసి కరీంనగర్‌లో ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లి గ్రామంలో సాయంత్రం 6:30 గంటలకు దిగింది. కొంతసేపటికి బ్యాగ్ తప్పిపోయిందని గ్రహించి గంగాధర పోలీస్ స్టేషన్కు రాగా వెంటనే ఎస్ఐ గారు, HCs రాజయ్య, కృష్ణారెడ్డి లు స్పందించి వేములవాడ వద్ద ఆటో రిక్షాను ట్రేస్ చేయగా, వాహనంలో బ్యాగ్ లభించింది. బ్యాగ్‌లో 10 తులాల బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్ ఉన్నాయి. అనంతరం అట్టి పది తులాల బంగారం బ్యాగును మహిళకు అప్పగించాము. ఇట్టి బ్యాగ్ చేదన చేయడంలో HCs రాజయ్య , కృష్ణారెడ్డి మరియు ఐటీ సెల్ పిసి ప్రదీప్ కృషి చేశినారు. ఎస్సై నరేందర్ రెడ్డి అభినందించారు.

## భగవద్గీత పుస్తకాలు పంపిణి చేసిన మార్కెటింగ్ డైరెక్టర్ ఈగ శ్వేతరాజు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 28,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ 4 వ వార్డ్ లో ఉన్న శ్రీ సాయిబాబా మందిరంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు, ముదిరాజ్ సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఈగ రాజు భక్తులకు భగవద్గీత పుస్తకాలను పంపిణి చేశారు,ఈ కార్యక్రమనికి స్థానిక కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్ ప్రత్యేక అతిధిగా హాజరైనారు, ఇంక ముదిరాజ్ సంఘం నాయకులు సురేష్ పాల్గొన్నారు.

## చొప్పదండి నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎన్నికైన సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు



**గంగాధర, నవంబర్ 28 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండిలో విద్యార్థులను సత్కారించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈసందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ లో చూవుతున్నటువంటి విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం చొప్పదండి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ లో ఉన్నటువంటి మిగతా విద్యార్థులు కూడా రాష్టస్తాయి, జాతీయ స్థాయి క్రీడాలలో రానించే విధంగా ప్రభుత్వవ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉత్తయాన్నారు ఈ కాంగ్రెస్‌లో క్రీడాలకి పెద్ద పీట వేస్తామన్నారు విద్యార్థులు చదువులలో రానిచడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రానిచలన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యాంకుమార్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** నేడు హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కరీంనగర్ – మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ పట్టభద్రుల మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.



## హక్కుల పోరాట యోధుడు పూలే: కవ్వంపల్లి



**మానకొండూరు, నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్త మైనదని ఆయన పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారని, ఎవరు ఎన్ని రకాలుగా వేధించినా లెక్క చేయక పీడిత ప్రజల కోసం సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని, అంతేకాకుండా ప్రజలను జాగృతపర్చేందుకు దీన బంధు పత్రికను వెలువరించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. సామాజిక రుగ్మతలను పోరుకు చదువే మార్గమని భావించిన జ్యోతీరావు పూలే విద్యావ్యాప్తికి, ముఖ్యంగా బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

## అక్షరమే ఆయుధమని మహిళా సమాజాన్ని మేల్కొల్పిన మహాత్ముడు జ్యోతిరావు పూలే...

- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు..
- బహుజనుల దేవుడుజ్యోతిభాపూలే
- పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్
- త్వరలోనే యూనివర్సిటీ జ్యోతిభా పూలే కూడలిని సుందరికరిస్తాం.
- సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...





**కరీంనగర్, నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ పూలే విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్ సంయుక్తంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ భారతదేశ స్థితిగతులను మార్చిన వ్యక్తి, బహుజన పాఠశాలలను నెలకొల్పి, మహిళా అక్షరాస్యతకు బాటలు వేసిన మహాత్ముడు జ్యోతిబాపూలే. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం పూలే స్ఫూర్తితో రాజ్యాంగం రూపొందించడం జరిగింది. (18)వ శతాబ్దంలో అగ్రవర్ణాల పెత్తనంతో అణిచివేయబడ్డ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహా నాయకుడు, తన సిద్ధాంతాలతో స్వతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ దృష్టిని ఆకర్షించిన ఘనత ఆఆయనది. నేడు ఆ మహాత్ముని వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు.శాతవాహన యూనివర్సిటీ వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూనమాలు వేసిన సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్యక్రమానికి విచ్చేసిన పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు వచ్చే జయంతి కార్యక్రమంలో ఉపల యూనివర్సిటీ పూలే విగ్రహ కూడలిని సుందరి కారణ చేపడతామని అందరికి సంబంధించి కార్యచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్, సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, ధన్నా సింగ్, వంగల విద్యాసాగర్, సాయిరి దేవన్న, రామిడి తిరుపతి రెడ్డి, పోరండ్ల రమేష్, గుండా మల్లేశం, బాలబద్రి శంకర్, హస్తపురం రమేష్, మాదాసు శ్రీనివాస్, పొలాస వాసు, పడిశెట్టి భూమయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, ఉరడి లత, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హస్తపురం తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలేకు నివాళులు



**నాచారం, నవంబర్-28(పిసీడబ్ల్యు న్యూస్):** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలులుతో ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. 2024, నవంబర్-28, గురువారం రోజున ఏపిఎంఎస్ మరియు తెలంగాణ మహిళా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షురాలు బాకారం లావణ్య అధ్యక్షతన 134 వ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి మరియు హైదరాబాద్ జంటగరాల కన్వీనర్ బడిగే వెంకటేష్ పాల్గొని ప్రసంగించారు. సమాజ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించిన మహానీయులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీ స్వేచ్ఛ, స్వాతంత్రాలకు విద్యా ప్రదానం గ్రహించిన గొప్ప వ్యక్తి జ్యోతిబాపూలే అని అన్నారు. అన్ని రకాల సామాజిక, సాంఘీక వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడి ఆలోచన విధానం అనుసరిణీయం అని పేర్కొన్నారు. మనిషిలో ఉన్న మూడ అంద విశ్వాసాలను తొలగించి, జ్ఞాన జ్యోతులను ప్రజ్వలింప జేశారని కీర్తించారు. స్త్రీ పురుష, సమానత్వం కొరకు విశేష క్రుషిని కొనసాగించిన జ్యోతిరావు పూలే మార్గం అందరి మార్గంగా ఉండాలనే లక్ష్యంతో ఉద్యమాలు కొనసాగించగలిగితే, మానవతా విలువలతో ప్రతి మనిషి తన సామాజిక బాద్యతను గుర్తెరిగి ప్రవర్తించ గలుగుతాడనే ఆశబావాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధనలో బాగంగా కుల, మత, ప్రాంత రహిత సమాజం కొరకు ప్రజా పోరాటాల ద్వారానే సాధ్యమని గ్రహించి, సమాజ మార్పులో ప్రతిఒక్కరు బాగస్వామం కావాలని కోరారు. చంద్రకళ, శ్వేత, మమత, శ్రీలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో భరోసా: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లపత్తిని లక్ష్మికి రూ. 1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ప్రమాదాల వల్ల, అనారోగ్యంతో, బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా కల్పిస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లబత్తిని లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1.50 లక్షల పరిహారం మంజూరు అయింది. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భాదిత కుటుంబానికి చెక్కును అందజేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ఎమ్మెల్యే సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇక్కడ నాయకులు రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫుడ్ పాయిజన్‌కి గుర్రై మరణించిన శైలజ ది ప్రభుత్వ హత్యే ........!

- ప్రజాపాలనలో ఫుడ్ పాయిజన్ తో శవాలుగా మారుతున్న విద్యార్థులు..
- విద్య వ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.......
- గుగులోతు సూర్య ప్రకాష్ (ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ )



**బయ్యారం, నవంబర్ 28(పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో రోజు రోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్రష్టు పట్టిస్తుందని, అందులో భాగంగానే రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ , విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని గురువారం బయ్యారం మండల కేంద్రం గాంధీ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతూవిద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని , ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్తామని అన్నారు.రాష్ట్రంలో రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వంకిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగ కుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణపేట,మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని, ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు.నాసి రకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులురాజేష్, మండల నాయకులు లోకేష్, రహీం,అంజలి,కల్యాణి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు



**నర్సంపేట, నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జి భాను శ్రీ వై యశ్వంత్ డి. అభినవ్ రామ్ ఏ.తనుష్ వి.వెంకట సుస్వర, జి. ప్రత్యూష,పి.ఆరాధ్య జె.హర్షవర్ధన్,టి నేష్ కుమార్ పి.దేవాంశ్ ఎం.కరుణి ఏ.శ్రీకా జి.మేఘనలు ఈనెల 26వ తేదీన జెఎన్ఎస్ గ్రౌండ్స్ హన్మకొండలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అండర్-8 ,అండర్ -10 అండర్ -12 కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిలో జి.భాను శ్రీ మరియు ఏ.శ్రీక లు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.ఈ విద్యార్థులు డిసెంబర్ ఒకటవ తారీఖున మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ స్టేట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి ఇన్చార్జి రాధా వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్,రజిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే వర్ధంతి వేడుకలు



**బయ్యారం, నవంబర్ 28(పిసిడబ్ల్యు న్యూస్):**మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ చదువు లేకపోతే జ్ఞానము రాదని, జ్ఞానం లేకపోతే నైతిక విలువలు ఉండవని, నైతిక విలువ లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని, ప్రగతి లేకపోతే సంపద ఉండదని తెలిపి సమాజాన్ని చైతన్య పరిచిన మహనేత జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలకి ,అందరికీ చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని అన్నారు. సన్మానత్వమే సమ సమాజ నిర్మాణానికి ఊపిరి అని పూలే సిద్ధాంతంగా వర్ణించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ కె. సంతోష్,అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన బండ వాసులకు నివాస పట్టాలు అందజేస్తాం

● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి







**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** తాతల తండ్రుల నుంచి బండ కొట్టి జీవనోపాధి పొందుతూ.. నేడు జీవన ప్రమాణాలకు అనుగుణమైన గృహాల కోసం చేస్తున్న పోరాటంలో ప్రభుత్వ పరమైన అన్ని సహాయ సహకారాలను అందించి, నిజమైన అర్హులకు ప్రభుత్వ నియమాలకు లోబడి పట్టాలను అందిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ న్యూ శాయంపేట కందుల బండ లోని భూముల పై స్థానికంగా ఏర్పాటు చేసిన బండ కార్మికులతో సమావేశామైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా కందిబండ పరిసర ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ.. మీ సుదీర్ఘ పోరాటంలో గతంలో నేను కూడా అండగా నిలిచిన విషయం దృష్టిలో ఉంది. వీలైంత త్వరగతిన కందుల బండ భూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. త్వరలో పంపిణీ చేసే రెండు పడకల ఇళ్లలో ఇల్లులేని నిజమైన అర్హులకు తప్పకుండా ఇళ్లు ఇస్తానని తెలిపారు. ప్రతిపక్షాల భ్రమలో పడి ఎటువంటి ఇబ్బందులకు గురికావొద్దని కోరారు. గత పాలకుల చేతిలో పదేళ్లుగా శాయంపేట దళత బిడ్డలను మోసం చేశారని మండిపడ్డారు. స్థానికంగా మీ ఏమ్మెల్యే గా, మంద కృష్ణ మాదిగ ఇద్దరం కలిసి ముఖ్యమంత్రి దగ్గర నుంచి కచ్చితమైన ఆదేశాలతో పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. భద్రకాళి అమ్మవారి చెరువు పునరుద్ధరణ పనులలో నుంచి తీస్తున్న మట్టిని ఇక్కడ నింపి పూర్తి స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు. గతంలోనే ఇందిరమ్మ కాలనీలను ఏర్పాటు చేసి పేదవాళ్లకు ఇళ్లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలని ఇస్తే బలవంతంగా గత పాలకులు లాక్కొని, రెండు పడకల ఇళ్లను నిర్మించి వారిని మరిచారు. ఇళ్ల విషయంలో కానీ భూ పట్టాల విషయంలో కానీ ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు నా వారైనా ఎవరైనా డబ్బులు ఇస్తే సహించేది లేదు. 5 ఏళ్ల సేవకుడిగా మీరు నాకు ఇచ్చిన అవకాశాన్ని నేను సద్వినియోగం చేసి, మీ కష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మంద కుమార్ మాదిగ, స్థానిక నాయకులు, ఎంఆర్పీఎస్ నాయకులు ఉన్నారు

# రాష్ట్రప్రభుత్వం ఏడాదిపాలన వైఫల్యాలపై బిజెపి పాదయాత్ర

● నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్

● వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట, నవంబర్ 28, (పీసీడబ్ల్యూ న్యూస్):**నర్సంపేట నియోజకవర్గస్థాయిలో యాత్ర ప్రాముఖ్ కట్ల రామచంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా, జిల్లా పాదయాత్ర సహ ప్రాముఖ్ జలగం రంజిత్ తో కలిసి పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో యువ మోర్చా నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావు, నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శులు గుడిపూడి రాధాకృష్ణ మరియు తడుక అశోక్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, నియోజకవర్గ యాత్ర సహ ప్రాముక్ తడుక వినయ్, నల్లబెల్లి మండల అధ్యక్షులు బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దుగ్గొండి మండలం అధ్యక్షులు నెదురు రాజేందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు నాయిని అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజేందర్ మరియు గూడూరు సందీప్, దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, నల్లబెల్లి యువ మోర్చా అధ్యక్షులు తిరుపతి, యువ మోర్చా నాయకులు సామల ప్రవీణ్ పార్టీ నాయకులు యువమోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌ను విజయవంతం చేయాలి

● సత్వరమే ఏర్పాట్లు చేయాలి

● క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ ప్రతినిధి,28 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టి సీఎం కప్ 2024ను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం సీఎం కప్ నిర్వాహణపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం కప్ తొలుత గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అన్ని స్థాయిలలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. పోటీల నిర్వహణ తేదీలు వేదికల వివరాలను ముందస్తుగా వెల్లడిస్తూ అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఏలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మైదానాలు సిద్ధం చేయడంతో పాటు క్రీడాకారులకు భోజనం, విజేతలకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు. అన్ని స్థాయిలలో పక్షపాతం లేకుండా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా ముందంజలో నిలిచేలా చూడాలన్నారు. జిల్లా రాష్ట్రస్థాయి పోటీలకు వేదికయ్య హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలోని మైదానాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంతో పాటు వసతికి సంబంధించి మరమత్తులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న రెజ్లింగ్ హాల్ నిర్మాణం తో పాటు మిగతా క్రీడా సదుపాయాలను సమకూర్చాలన్నారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 7,8 తేదీలలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలో 10 నుండి 12, జిల్లాస్థాయిలో 16 నుండి 21లో ఎంపిక చేసిన క్రీడల్లో పోటీలు జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పి సీఈవో , డీపీఓ, డిఇఓ,డి ఎం అండ్ హెచ్ ఓ, తెలంగాణ అథ్లెటిక్స్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు సారంగపాణి, మహ్మద్ కరీం, జిల్లాలోని వివిధ క్రీడ సంఘాల బాధ్యులు పి.రమేష్ రెడ్డి, టి.శ్యాం, శ్రీనివాస్ రెడ్డి, దస్రునాయక్ , లిల్లి ఫ్లోరెన్స్ క్రీడా శాఖ కోచ్ లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు







**మహబూబాబాద్ కలెక్టరేట్, నవంబర్.28 (పిసిడబ్ల్యూ న్యూస్):**గురువారం మహబూబాబాద్ పట్టణంలో ని ఇందిరా నగర్ గిరిజన భవన్లో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథి గా పాల్గొని జిల్లా స్థానిక,రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మ చారి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రొఫెసర్ ఆలేఖ్య పంజాల చైర్పసన్ తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆద్వర్యంలోని బృందం ప్రభుత్వ వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, సి.పి.ఓ సుబ్బారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బి.సి.డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా అధికారి విజయ, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, ఎన్. జి.ఓ అధ్యక్షులు రఫీక్, టి.ఎన్. జి.ఓ అధ్యక్షులు వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# " షీటీం భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమం "

**కురవి, నవంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ,నాగార్జున విద్యాలయం, కురవి, మహబూబాబాద్ నందు షీ టీం భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మహబూబాబాద్ సి టీం ఎస్సై సునంద అన్నారు. నాగార్జున విద్యాలయం కురవి మహబూబాబాద్ లో దాదాపు 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు మహిళలపై అత్యాచారాలు విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో నిర్వహించినారు.విద్యార్థులు ఈవిటీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలని అన్నారు ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలలో వ్యక్తిగత ఫోటోలు వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి వివరించారు.మనకు తెలియని నెంబర్స్ నుండి మహిళలకు ఎవర్ నుండైనా ఇబ్బందులు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం వారికి సమాచార అందించాలని సూచించారు. మా షీ టీం మొబైల్ నెంబర్స్ మరియు వాట్సాప్ నెంబర్స్ 871 2656 935 790 11 42 009 ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారి తల్లిదండ్రులతో మరియు కుటుంబ సభ్యులతో








పంచుకోవాలని అలా చెప్పుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలోనే నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఆపద లేదా అత్యవసర సమయంలో పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ డయల్ 100 సేవల కూడా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొరవి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తత గా ఉండాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరీ పార్ట్ టైం జాబ్స్ ,విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం, పాన్ కార్డు అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్ పేర్లతో సైబర్ మోసాలు మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తక్షణం కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది ,విద్యార్థులు ఎలా జాగ్రత్తగా ఉండాలి అని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వ్యవహరించారు.భరోసా భరోసా యొక్క విధులు ఫోక్సో చట్టాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి భరోసా లాయర్ సాహిత్య గారు వివరించారు.ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాలయం కరస్పాండెంట్ రవి సార్ ర సీనియర్ మరియు వారి అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,భరోసా స్టాఫ్ బేబీ పాల్గొన్నారు.

## మాహాత్మకు పూలతో ఘన నివాళులు

● మున్సిపల్ ఛైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 28,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న విద్యుత్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి జ్యోతిరావు పూలే కు 134 వర్ధంతి ఘన నివాళు లు అర్పించారు,ఈ కార్యాక్రమానికి బీసీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ముత్యం వెంకన్న అధ్యక్షత వహించగా కీసర డిఈ లింగయ్య, మల్లేష్, రాంప్రదీప్, లక్ష్మీ, దయానంద్, మురళి, తోపాటు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**నర్సంపేట, నవంబర్ 28, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట గీతాంజలి పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో తమ సైనిక్ స్కూల్ అశోక్ నగర్ విద్యార్థులు పి.వినయ్ కుమార్ పదవ తరగతి ,పి. విష్ణు 9వ తరగతి ,ఎన్.లోకేష్ 8వ తరగతి లు ఒక గ్రూపుగా పోటీలలో పాల్గొని ప్రథమ స్థానాన్ని పొందారని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యార్థులు డిసెంబర్ 14 నుండి 16 వరకు అదిలాబాదులో చెకుముకి ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాలలో పాల్గొనే అర్హత సాధించారని తెలిపారు. ఈ విద్యార్థులను డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ ఎబీవీపీ నిరసన...



**కరీంనగర్ టౌన్, నవంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు కరీంనగర్ తెలంగాణ చౌక్ వద్ద ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తోందని ఆరోపించారు. నాసిరకం భోజనం పెడుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో ఆటలాడుతోందని మండిపడ్డారు. సంబంధిత అధికారులు చొరవ చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## కేసీఆర్ దీక్ష దివాస్‌కు కార్యకర్తలు తరలిరండి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట నవంబర్ 28, (పీసీడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ హంటర్ రోడ్డులో గల నాని గార్డెన్స్లో నేడు 29న దీక్షా దివాస్ కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిదులు అధిక సంఖ్యలో పాల్గొని కెసిఆర్ దీక్ష దివాస్ విజయవంతం చేయాల్సిందిగా కోరుచున్నట్లు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



# గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

**● అందరికీ ఉపయోగపడే విధంగా ఆధునిక సాంకేతికత, మౌలిక వసతులతో జిల్లా గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం ● గ్రంథాలయాలకు ప్రజలను రప్పించేందు నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను ● బిఆర్ఎస్ నాయకులు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారు ● కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశాడు! ● ధరణి అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారు!**

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రంథాలయాలు అంటే దైవ క్షేత్రమని, గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎన్ ఎమ్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..జనగామ జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థులకు, నిరుద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మారుజోడు రాంబాబు కి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, గ్రంథాలయాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 7వ తేదీకి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పై ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ లు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే ఏడాదిలో రూ. 20వేల 700పంట రుణాలను మాఫీ చేసిందని, అలాగే ఒకే ఏడాదిలో 50వేల ఉద్యోగ నియామకాలను చెప్పటిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. మేమే నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వకుండా గాడిదలు కాసిందా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశారాని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధ్వంసం జరిగిందని ఆరోపించారు. నియంత పాలనతో అధికారాన్ని, ధరణిని అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ అనే పదం బిఆర్ఎస్ డీక్షనరీలోనే లేదని అన్నారు. కేటీఆర్ కు రెండు భయాలు ఉన్నాయని, మొదటిది హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీని ఎక్కడ హస్తగతం చేసుకుంటాడో అని, రెండవది అవినీతి, అక్రమాలు బయటపడి ఎక్కడ జైలుకు పోతాననో భయంతో ఉన్నాడని తెలిపారు. కేటీఆర్ తప్పు చేసాడు కాబట్టే పదే పదే జైలుకు పోవడానికి సిద్ధం అని అంటున్నాడని, కేటీఆర్ జైలుకు పోవడంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని తెలిపారు. బిఆర్ఎస్, బీజేపీ చేసే విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు ధీటుగా తిప్పి కొట్టాలని, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు దళ కమాండర్ పూనెం రమేష్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

## బండారు ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు (సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ) డిమాండ్



**బయ్యారం, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల మాజీ దళ కమాండర్, ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పూనెం రమేష్ బాబు అలియాస్ రమేష్ ఎల్లాపురం గ్రామం లో ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేశారు. రమేష్ కు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలని , పోలీసులు పూనెం రమేష్ అరెస్టును బహిర్గత పరచాలని మహబూబాబాద్ సిపిఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండారు ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# మాజీ డిసిసి అధ్యక్షులు హనుమంతరావు కుటుంబ సభ్యులకు పరామర్శించిన మంత్రి పొన్నం...



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 28 (పీసీడబ్ల్యు న్యూస్):** ఇటీవల మరణించిన కరీంనగర్ మాజీ డిసిసి అధ్యక్షులు హనుమంతరావు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఎస్ఏ మోసి నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రెహమాన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ మరియు జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా పత్తికి మంచి గిట్టుబాటు ధర: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల మండలం కామారెడ్డి పల్లి పరిధిలోని శ్రీ హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు ప్రక్రియను చేపట్టగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలుకు వచ్చిన, రానున్న పత్తి గురించిన వివరాలతో పాటు క్వింటాకు సీసీఐ అందిస్తున్న ధర, రైతుల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారని, అమ్మిన పత్తికి ఏ విధంగా డబ్బులను చెల్లిస్తున్నారని, పత్తిలో తేమశాతం గురించిన వివరాలను సీసీఐతో పాటు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల వివరాలను నమోదు చేస్తున్న సీసీఐ డేటాను కలెక్టర్ పరిశీలించారు. మిల్లు ఆవరణలో ఉన్న పత్తితోపాటు కొనుగోలు అనంతరం తయారుచేసిన బేళ్లను కలెక్టర్ పరిశీలించారు. పలువురు పత్తి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలుకు సంబంధించి నాలుగు జిన్నింగ్ మిల్లులున్నాయన్నారు. వాటిలో హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ ఒకటని తెలిపారు. ఈ మిల్లు ద్వారా దాదాపు 665 మంది పత్తి రైతులు 12 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 24 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. పత్తి విక్రయించిన రైతులకు సీసీఐ ద్వారా దాదాపు రూ. 20 కోట్లను అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మిగతా పత్తి రైతులు పండించిన తమ పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని, ప్రైవేటు కంటే సీసీఐ మంచి గిట్టుబాటు ధరను పత్తికి ఇస్తుందన్నారు. రైతులు సీసీఐ ద్వారా పత్తిని విక్రయించుకొని పేమెంట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి



**కాప్రా, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా సైనిక్ పురి లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సంస్మరణ సభ జరిగింది. ముందుగా స్ఫూర్తి గ్రూపు సభ్యులు, నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్మరణ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే తను విద్యను అభ్యసించటమే కాక తన భార్యకు కూడా విద్యను బోధించి అందరికీ విద్యను అందించేందుకు ఎనలేని కృషి చేశారని చెప్పారు. ముఖ్యంగా దళితుల పిల్లలకు సావిత్రిబాయి పూలే ఆచారత్వంలో చదువులు చెప్పించి, బడులను నిర్మించి, విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేశారన్నారు. ఆల్ ఇండియా శాంతి సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంపాల శ్రీమన్నారాయణ పిమాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే బ్రిటిష్ వారి సమయంలోనే పేద బడుగు వర్గాలకు వారి సమస్యలపై పోరాటాలు చేయటం, వారికి తగిన సహాయ సహకారాలు అందించటం చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడమే కాకుండా అగ్రవర్ణ ఆధిపత్యాలతో ప్రజలని హీనంగా చూస్తున్న సంస్కృతిని వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచారన్నారు. సనాతనం పేర జరుగుతున్న మహిళలపై దుర్మార్గాలను ఎదిరించి, వారికి సహాయ సహకారాలుగా నిలిచారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే భారత ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారని చెప్పారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు కోమటి రవి ప్రసంగించారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన కృషికి మనందరం వారి ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలని కోరారు. శివరామకృష్ణ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ రహీం, గిరీష్, శివరామకృష్ణ, భాస్కర్ అడ్వకేట్, యాదగిరి రావు, కోమటి రవి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైజ్ఞానిక ప్రదర్శన సందర్శన

## - ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయబృందం



**నర్సంపేట, నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేటలో శివాని పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో అశోక్ నగర్ ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వెళ్లి సందర్శించినాట్లు ప్రధాన ఉపాధ్యాయులు నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలు

**● ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల, నవంబర్ 28 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134వవర్ధంతి వేడుకలను మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్ అద్యక్షతన ఘనంగా పూలే చిత్రపటానికి %ఁూ% రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..ఆయన జీవిత కాలం సామాజిక సమానత్వం కోసం పోరాడారని తెలిపారు. బాల్యం లో అనుభవించిన దుర్భర జీవితం అగ్రకుల బ్రాహ్మణుల వివక్షతను ఆలోచన పరుడిగా మార్చాయని 19వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కులతత్వపు కోరల్లో చిక్కి శల్యమై పోతున్న అణగారిన వర్గాలలో కుల నిర్మూలన ద్రుక్పదాన్ని బోధించి అగ్రకుల దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను , సామాజిక విప్లవః దిశగా మేల్కొపిన తొలి సామాజిక విప్లవc చైతన్య మూర్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని , చెప్పారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి మండల నాయకులు పుల్ల ప్రతాప్ గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ ఆరెపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అసభ్య పదజాలంతో విమర్శించే సంస్కృతి బీజేపీకి లేదు....



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్రాజకీయ విమర్శల విషయంలో అసభ్యపదజాలంతో విమర్శించే సంస్కృతి బీజేపీ కి గానీ పార్టీ కార్యకర్తలకు గానీ ఉండదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి గురువారం నాటి పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు.కాంగ్రెస్ అగ్ర నాయకులైనటువంటి, ఇందిరా గాంధీ,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను సోషల్ మీడియా వేదికగా అసభ్యపదజాలంతో దూషించిన క్రమంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి అంజిరెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన విషయంలో కొన్ని పత్రికల్లో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండించారు.వ్యక్తిగత అభిప్రాయం తో వీడియో ను పోస్టింగ్ చేసిన అంజిరెడ్డి కి బీజేపీ తో సంబంధం లేదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గమనించాలని కోరారు.విమర్శలనేటివి సభ్య సమాజం గౌరవించేలా ఉండాలే గానీ వ్యక్తిగత అభిప్రాయలతో ముడిపడి దూషించే విధంగా ఉండొద్దని ప్రకటనలో పేర్కొన్నారు. సరైన సమాచారం తెలుసుకోకుండా కేవలం బీజేపీ పార్టీ మీద, కార్యకర్తలపై బురదజల్లే విదంగా ఎమ్మెల్యే కార్యాలయం నుండి బీజేపీ పార్టీ ని ఉద్దేశించి ప్రకటన విలువరించడం అవగాహనారాహిత్యానికి నిదర్శనమన్నారు.కేసు నమోదు విషయంలో మీడియా లో విషయాన్ని సోషల్ మీడియా లో వైరల్ చేసుకుంటూ బీజేపీ ని, కొంతమంది నాయకులను టార్గెట్ చేసేలా పోస్టింగ్ లు చేయడం లో వారి విచక్షణ కు వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు.అంజిరెడ్డి పోస్టింగ్ విషయంలో స్పందించిన మండల పోలీస్ యంత్రాంగం సోషల్ మీడియా లో అత్యుత్సాహం తో, ప్రతిపక్ష పార్టీ లపై దుష్ప్రచారం చేసే వారిపై కూడా నిఘా పెట్టి పోలీస్ వారి చిత్తశుద్ధి ని చాటుకోవాలని కోరారు.

# కురవి యూనియన్ బ్యాంకులో ఆధార్ సెంటర్ ఏర్పాట్లు

## - యూనియన్ బ్యాంక్ మేనేజర్ కుమార్

**కురవి నవంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** యూనియన్ బ్యాంక్ లో కురవి ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు, ఆధార్ సేవలు మండల చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ కుమార్ తెలిపారు. సోమవారం యూనియన్ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ ను ఆయన పరిశీలించి మాట్లాడుతూ. కొత్త ఆధార్ కార్డు కోసం ఎన్రోల్ చేయడానికి ఇప్పటికే ఉన్న ఆధార్ డేటాను అప్డేట్ చేయడానికి ప్రజలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధార్ కేంద్రాలు పౌరులు కొత్త ఆధార్ కోసం నమోదు చేసుకోవడంలో సహాయపడతాయన్నారు. ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, చిరునామా, పుట్టిన తేదీ, ఇంటిపేరు మార్పు, ఫొటో, వేలి వంటి బయోమెట్రిక్ నవీకరణ వంటి ప్రస్తుత ఆధార్ డేటాను నవీకరించడం వంటి సేవలను కూడా అందిస్తాయన్నారు. ఐదు, పదిహేను సంవత్సరాల మధ్య పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్లను అప్డేట్ చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 77807 37122 సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ఆపరేటర్ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.



# సీఎం రేవంత్ ప్రయత్నాలతో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మంజూరు

**● వరంగల్ ప్రజల కల కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ● ఢిల్లీ మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పీసీడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్లే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేసారు. కోచ్ ఫ్యాక్టరీ మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వచ్చి ప్రధానిని కలిసి కోరారని పేర్కొన్నారు. దీంతో వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల సహకారం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రెడ్డికి ఎంపీ డా.కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. 2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం పదేళ్లలో కోచ్ ఫ్యాక్టరీ కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలు కలిసి పనిచేస్తున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు.

# బాలికపై నగ్న పూజలకు యత్నించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**● మంత్రి ఇలాగలోనే ఈ ఘటన జరగడం సిగ్గుచేటు**

**● పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి**



**మంథని, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**మంథని బిజెపి కార్యాలయం లో బిజెపి నేతలు సమావేశం నిర్వహించారు. మంథనిలో ఒక ప్రైవేటు భవనంలో గవర్నమెంట్ ఎస్సీ వెల్ఫేర్ బాలికలహాస్టల్ లో ఉంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికను అదే హాస్టల్లో గవర్నమెంట్ రిక్రూట్ చేసిన వంట మనిషి ఆ అమ్మాయికి డబ్బులు ఆశ చూపించి మాయమాటలతో సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ బాలిక వద్ద అసభ్య కరంగా ప్రవర్తించి ఒక మాఫియా ముఠాకు బాలిక వ్యక్తిగత చిత్రాలను పంపించిన ఘటన చాలా దురదృష్టకరమని ఇది కూడా తెలంగాణ లోని రెండో ముఖ్యమంత్రి గా చెలామణి అవుతున్న మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రం మంథని లో జరగడం చాలా సిగ్గుచేటని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రశ్నించారు అంతేకాకుండా ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ పక్కా భవనాలు ఎందుకు కట్టించలేదని ప్రైవేట్ భవనాలలో ఆడపిల్లలను ఉంచి వారి జీవితాలతో ఆడుకో వద్దని.. ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా సరైన ఇన్చార్జిలను నియమించకుండా తూతూ మంత్రంగా ప్రభుత్వం కొనసాగిస్తున్నారన్నారు.మరి ఇలాంటి దుర్ఘటనకు పాల్పడినటువంటి బాధ్యుల ను ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేదని ఈ సంఘటనకు అలసత్వం ప్రదర్శించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వారిపై వెంటనే చెర్యలుతీసుకొని దీని వెనకాల నడుస్తున్న మాఫియా ముఠాను పూర్తిగా అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టి ఆడపిల్లల సౌకర్యార్థం కొరకు పక్క భవనాలు నిర్మించి సరైన భద్రత కల్పించే వారి తల్లిదండ్రుల్లో ధైర్యం నింపాలని పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాలలో అండర్ డ్రైనేజీ సిస్టం పూర్తిగా కనుమరుగైందని కేవలం కొన్ని ఏరియాలలో మాత్రమే సెంట్రల్ డ్రైనేజీ సిస్టంను నిర్మించడం ఏంటని మున్సిపల్ పరిధిలో అన్ని ఏరియాలలో సెంట్రల్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని నియమ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు నాయకులు కాసులకు కక్కుర్తి పడి మంథని అభివృద్ధిని కాల రాస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ బోగొజు శ్రీనివాస్ జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్ అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్ ఎడ్ల సాగర్ మరియు నాయకులు వొజ్జల మురళీకృష్ణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మంథనిలో ఈవ్ టిజర్ల బెడద..

**● ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు ● పట్టించుకోని పోలీసులు**



**మంథని, నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకర్గ కేంద్రమైన మంథని లో ఈవ్ టీజింగ్ పాల్పడుతున్న యువత ఆగడాలు రోజూ రోజుకీ శ్రుతి మించుతున్నాయ్. మంథని పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో సుమారు పదికి పైగా పాఠశాలలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీరిలో సగానికి పైగా అమ్మాయిలు విద్యనభ్యసిస్తున్నారు. స్థానిక బస్టాప్ లో మొదలైన ఈ ఆకతాయిల వేధింపులు విద్య సంస్థల వద్దకు వెళ్ళే దాకా కొనసాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పట్టణంలోనీ పలు వీధుల్లో సైతం వేధింపులు కొనసాగుతుండటంతో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం విద్యాసంస్థలు మొదలయ్యే సమయంలో ద్విచ్రవాహనంపై ముగ్గురు చొప్పున ఆకతాయిలు తిరుగుతూ ఈలలు, కేరింతలతో విద్యార్థినులను కామెంట్లు చేస్తున్నారు. మళ్ళీ అదే బ్యాచ్ సాయంకాలం నాలుగు, ఐదు గంటల మధ్య అదే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల విద్యార్థినులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి వివరాలూ తెలపాలని పాఠశాలలు, కళాశాలల్లో అవగహన కార్యక్రమాలు చెప్పట్టే పోలీసులు ఒక్క ఆకతాయినీ పట్టుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమకు అవగహన కల్పిస్తే ఏం లాభం లేదని, తమ వెంట పడి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు. గతంలో కొన్ని సార్లు పోలీసులు విద్యా సంస్థల వద్ద నిఘా పెట్టినప్పటికీ అదీ కంటి తుడుపు చర్యలుగా మిగిలాయి. పోలీసులు యూనిఫాం లో కనపడగానే ఆకతాయిలు తమ రూట్ లను మార్పు చేసుకుని అదనుగా ఉన్న సమయంలో మళ్లీ అదే విధంగా రెచ్చిపోతున్నారు. రేపు ఏదైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎలా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.

# పార్లమెంట్‌లో గిరిజన మహిళ ఉపాధి సంఘాలపై ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 42 గిరిజన మహిళ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (స్వయం ఉపాధి సంఘాలు) పనిచేస్తున్నాయని కేంద్ర గిరిజన శాఖ మంత్రి దుర్గా దాస్ ఉకే తెలిపారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రాష్ట్రంలో వన్ ధన్ సహాయక సంఘాల వివరాలు తెలుసుకో కోరినప్పుడు లిఖితపూర్వకంగా మంత్రి గురువారం ఈ సమాచారం ఇచ్చారు. ప్రధానమంత్రి జన జాతీయ వికాస్ మిషన్ ద్వారా ట్రైబల్ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వానికి మ్యాచింగ్ గ్రాంట్లు ఇస్తుందని మంత్రి వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం గురువారం ఉదయం లిఖితపూర్వకంగా వేసిన ప్రశ్నకు మంత్రి వివరణ అందించారు. వన్ ధన్ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో అధికంగా ఉంటాయని ఒక వన్ ధన్ వికాస కేంద్రంలో 15 స్వయం సహాయక సంఘాలు ఉంటాయని మంత్రి వివరించారు. అదేవిధంగా ఒక్కొక్క స్వయం సహా సంఘంలో 20 మంది గిరిజన మహిళలు ఉంటారని కూడా మంత్రి వివరించారు. వన్ ధన్ వికాస కేంద్రాలు పలు స్వయం ఉపాధి సంబంధిత అంశాలను అమల్లోపెడతాయని కూడా మంత్రి వివరించారు. జన్ జాతీయ న్యాయ్ మహా ధ్యాన్ కూడా తెలంగాణ అమల్లో ఉందని మంత్రి వివరించారు. (వీడీవీకే) వన్ ధన్ వికాస్ కేంద్రాల రూపంలో వన్ దన్ సంఘాలు పనిచేస్తాయని తెలంగాణలో 25 వీడీవీకే ఉన్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు దీటుగా గిరిజన స్వయం సహాయక సంఘాలకు సహకారం అందిస్తుందని మంత్రి వివరించారు. డాక్టర్ కడియం కావ్య జాతీయస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకోగోరినప్పుడు జన జాతీయ వికాస్ మిషన్ ద్వారా 39,59 యూనిట్లు జెన్ మన్ ద్వారా 500 యూనిట్లు పనిచేస్తున్నాయని మంత్రి వివరించారు

# ఆటలతో ఆరోగ్యం చదువుతో జ్ఞానం

**● రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు హన్మండ్ల భాస్కర్**

**● రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముగ్గురు ఆకునూరు విద్యార్థుల ఎంపిక**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** సైదాపూర్– ఆటలతో ఆరోగ్యం చదువుతో జ్ఞానం వస్తుందని రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు హన్మండ్ల భాస్కర్ అన్నారు ఆకునూరు పాఠశాలకు చెందిన చెందిన ముగ్గురు విద్యార్థులు పొడిశెట్టి సంజన రాయిశెట్టి రాహుల్ పెద్ది సాత్విక రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కాగా గురువారం క్రీడాకారులను హన్మండ్ల భాస్కర్ అభినందించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 9న కేశవపట్నం మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై ఈనెల 30 నుండి డిసెంబర్ 2 వరకు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెనపల్లి ఉన్నత పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ రోజులలో విద్యార్థులకు చదువుతోపాటు ఆటలను ప్రోత్సహించాలని అన్నారు. వాలీబాల్ ఒక జట్టు క్రీడా అని సులభతరమైన క్రీడలలో ఒకటని అన్ని వయస్సు గలవారికి సులువుగా ఉంటుందని సులువుగా ఆడవచ్చు అని అన్నారు. వాలీబాల్ లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అవగాహన వచ్చిందని గ్రామీణ విద్యార్థులు వాలీబాల్ లో రాణించడం హర్షనియమని అన్నారు. వాలీబాల్ కేరాఫ్ అడ్రస్ ఆకునూరు అని కొనియాడారు. వాలీబాల్ ను 1895లో మోర్గాన్ కనుగొన్నాడని అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

# దీక్షా దివాస్‌కు హాజరు కానున్న కేటీఆర్

**● బీఆరెస్ కుటుంబీకులంతా ఎల్.ఎం.డీ.కి తరలి రావాలని పిలుపునిచ్చిన గంప వెంకన్న**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంప వెంకన్న మాట్లాడుతూ గతంలో కరీంనగర్ జిల్లాలోని అలుగునూర్ చౌరస్తాలో కెసిఆర్ చేపట్టిన దీక్ష దివాస్ నవంబర్ 29 "కేసీఆర్ సచ్చుడో... తెలంగాణా వచ్చుడో" అనే నినాదంతో కేసీఆర్ చేపట్టిన దీక్షకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడి తెలంగాణ ఇచ్చిన సందర్భాన్ని మరొక్కసారి గుర్తు చేసుకుంటూ నవంబర్ 29న దీక్షా దివాస్, తెలంగాణ బచావోను తెలంగాణ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా కేటీఆర్ కరీంనగర్ జిల్లాలోని ఎల్.ఎం.డీ.కి వచ్చి అమరుల వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందని దీనికి బీఆరెస్ కుటుంభీకులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి మాడుగుల రవీందర్ రెడ్డి,న్యాత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్ బద్దం తిరుపతి రెడ్డి, మీసాల ప్రభాకర్, గరిగె రాయమల్లు, బోయిని కుమార్,న్యాలపట్ల శంకర్, బోయిని చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబరు 28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: చిగురుమామిడి మండలం సుంధరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి ఫొటోను కూడా పెట్టాల్సిందే...

**- తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబరు 28(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయా0%శీ%ల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫొటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫొటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాద్యతగా పేర్కొన్నారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కానుగంటి మధుకర్ రెడ్డి,సుద్దాల సతీష్,పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం సాధించిన నిశాంకను అభినందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్




**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు తమిళనాడు రాష్ట్రంలో జరిగిన దక్షిణ భారతదేశ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వస్కుల నిశాంక స్వర్ణ పథకం కైవసం చేసుకుంది 52 కేజీల మహిళల విభాగంలో జరిగిన ఈ పోటీలలో స్క్వాడ్ 100 కిలోలు. బెంచ్ ప్రెస్ 50. కిలోలు డేట్ లిఫ్ట్ 120 కిలోలు. ఓవరాల్ గా 270 కేజీలు బరువులు ఎత్తి స్వర్ణ పథకం సాధించిందిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన తెలంగాణ రాష్ట్రానికి ఒక స్వర్ణ పథకం సాధించింది 1వ డివిజన్ పరిధిలోని నేషనల్ జిమ్ లో శిక్షణ తీసుకుంది. పవర్ లిఫ్టింగ్ జిల్లా కోచ్ సంఘాల కమల్ ని వస్కుల నిశాంకను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వీరిని అభినందించారు. ఇంకా ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రావాలని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షుడు దేవరకొండ అనిల్ కుమార్, క్రీడకారాల తో పాటు తదితరులు పాల్గొన్నారు.